క్లుప్తంగా

రూ.లక్ష పలికిన లడ్డూ



లడ్డూను దక్కించుకున్న రాములు గౌడ్

సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని 37వ వార్డు గౌడ్స్ బజార్‌లో వినాయకుడి విగ్రహం లడ్డూను శుక్రవారం రాపర్తి రాములు గౌడ్ రూ.లక్ష ఒక వెయ్యికి వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రాపర్తి రాములు గౌడ్ మాట్లాడుతూ గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను దక్కించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు రాచకొండ వెంకన్న, ఎలుగూరి వెంకటేశ్వర్లు, ఎలుగూరి సైదులు, రాచకొండ నరేష్, సంతేనపల్లి వెంకన్న, ఎలుగూరి నాగేందర్, నర్సింగ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తాగు నీరు పంపిణీ



తాగు నీరు పంపిణీ చేస్తున్న ముస్లింలు

సూర్యాపేట అర్బన్ : గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకోసం పట్టణంలోని అల్ కరీం హోటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా తాగు నీటి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జామితుల్ ఉలమా ఏ హింద్ సూర్యాపేట జిల్లా సెక్రటరీ హఫీస్ ఖలీల్ హాజరై మాట్లాడారు. గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు తాగు నీటిని పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. సూర్యాపేట ప్రజలు మత సామరస్యంతో కలిసి మెలసి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇమ్రాన్ హఫీస్, హఫీస్ బాసిద్, రెహమాన్, ఇమ్రాన్, రావ్ ఫ్, మోబిన్, ఫసి, జాకీర్, అఫ్రోజ్, జీశాన్, తదితరులు పాల్గొన్నారు.

అవార్డుల ప్రదానం

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట పట్టణంలోని బెతెస్థ ఆధారం ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ప్రముఖులకు మదర్ థెరిస్సా సేవా అవార్డులు అందించారు. ట్రస్ట్ చైర్మన్ దుర్గం కరుణశ్రీ, ట్రస్ట్ కోశాధికారి దుర్గం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మీసాల సైదులు శుక్రవారం 60మందికి అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో బిషప్ సీహెచ్. సల్మాన్ రాజు, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, రెవ.డా.పి.జాన్ మార్క్, చార్లెట్ అనాథ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి సంకల్ప పూజ



తిరుమలగిరిలో పూజలో పాల్గొన్న భక్తులు

తిరుమలగిరి: తిరుమలగిరిలో అయ్యప్ప ఆలయం నిర్మాణానికి శ్రీధర్మశాస్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సంకల్ప పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్మశాస్త చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎల్సోజు నరేష్ మాట్లాడారు. అయ్యప్ప ఆలయం నిర్మాణానికి కీర్తిశేషులు వీరవిల్లి వీరసోమయ్య కుమారులు రంగయ్య, భద్రయ్య, మణికంఠలు 1350 గజాల భూమిని శ్రీధర్మశాస్త చారిటబుల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చారని తెలిపారు. ఈ గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు కిరణ్ శర్మ, తొర్రూర్ గురుస్వామి కృపాకర్, ఏబీఏపీ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ముత్యంరాజు, సంకపల్లి కొండల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దీన్‌దయాళ్, కిరాణం అసోసియేషన్ అధ్యక్షుడు గుండా భాస్కర్, రాజు, చల్ల యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : తిరుమలగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1993–94 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థి ఎండీ ఇస్రత్‌బేగం భర్త సహిఉద్దీన్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో అతడి వైద్యఖర్చుల నిమిత్తం ఇస్రత్‌బేగం పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు శుక్రవారం రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు.

రోడ్ల మరమ్మతు చేపట్టాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయించాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తుంగగూడెం క్వారీ నుంచి ఇసుక ట్రాక్టర్లను జాజిరెడ్డిగూడెం గ్రామంలోకి రాకుండా దారి మళ్లించాలని కోరారు. మొదటి వార్డులోని హాస్టల్ వద్ద సీసీ రోడ్డు దెబ్బతిన్నదని, అలాగే వడ్డెర కాలనీ నుంచి తుంగగూడెం రోడ్డు మొత్తం గుంతలమయంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, నాయకులు కుంభం నాగరాజు, మొగలబోయిన శేఖర్, బండారి నవీన్, బాదిని రాజు, నిమ్మల సందీప్, రాంప్రసాద్, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

ఘనంగా గణేశుడి నిమజ్జనోత్సవం

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథులకు శుక్రవారం భక్తులు నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం గణపతి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో డప్పు చప్పుళ్లు, కోలాటాలతో శోభాయాత్రగా తీసుకెళ్లి చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

\- సాక్షి నెట్‌వర్క్



సూర్యాపేట: సద్దల చెరువు వద్ద విగ్రహాలను నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



సూర్యాపేట : సద్దల చెరువు వద్ద కట్టపై భక్తుల రద్దీ..



సూర్యాపేట : ప్రత్యేక అలంకరణలో గణనాథుడి తరలింపు..



సూర్యాపేట : గణేశుడి శోభాయాత్రలో పాల్గొన్న జగదీష్‌రెడ్డి, రమేష్ రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, తదితరులు



సూర్యాపేట : భగత్‌సింగ్ నగర్‌లో శోభాయాత్ర..



సూర్యాపేట : శోభాయాత్రలో నృత్యం చేస్తున్న భక్తులు



సూర్యాపేట : 47వ వార్డులో గణేష్ శోభాయాత్ర..



సూర్యాపేట : స్నేహనగర్ కమిటీ ఆధ్వర్యంలో లడ్డు వేలం..



తుంగతుర్తి : శారద నగర్‌లో శోభాయాత్ర..



తుంగతుర్తిలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో..



ఆత్మకూర్(ఎస్) : శోభాయాత్రలో కోలాటం వేస్తున్న మహిళలు



తిరుమలగిరి : వినాయకుడి విగ్రహం వద్ద పూజలు..



తిరుమలగిరి : పూజల్లో పాల్గొన్న మహిళలు..



అర్వపల్లి : గోల్డ్‌ఫేస్‌కాలనీలో శోభాయాత్ర..



సూర్యాపేట అర్బన్ : వజ్ర టౌన్‌షిప్‌లో..



నాగారం : వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు



సూర్యాపేట : సైకిల్‌పై గణేశుడి విగ్రహం తీసుకెళ్తున్న భక్తులు



తిరుమలగిరి : శోభాయాత్రలో కోలాటం ఆడుతున్న మహిళలు



తిరుమలగిరి : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో..



అర్వపల్లి : తిమ్మాపురం సూర్యదేవాలయంలో..



అర్వపల్లి : కొమ్మాలలో..



నాగారంబంగ్లాలో..



మద్దిరాల : కుక్కడంలో అన్నదానం

వ్యవసాయ పరికరాలకు దరఖాస్తుల ఆహ్వానం

మద్దిరాల : సబ్సిడీపై అందించే వ్యవసాయ పరికరాల కోసం రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి అనిషారూహి అన్నారు. శుక్రవారం మండలంలోని వ్యవసాయ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలానికి వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో బ్యాటరీతో పనిచేసే మందు కొట్టే పంపులు 182, పవర్ తైవాన్ స్ప్రేయర్లు 26, రోటోవేటర్లు 8, సీడ్, ఫెర్టిలైజర్ డ్రిల్ 2, పవర్ వీడర్ 1, బ్రష్ కట్టర్లు 2, పవర్ టిల్లర్ 1, మొక్కజొన్న పొట్టు తీసే యంత్రం 1, గడ్డి కట్టే యంత్రాలు 2, ట్రాక్టర్‌తో దున్నే పనిముట్లు (కల్టివేటర్, డిస్క్ హారో, నాగలి, దమ్ము చక్రాలు) 11, ఇంకా పొలంగట్లు చెక్కే యంత్రాలు 2 ఉన్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు 50శాతం సబ్సిడీతో, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీతో ఈ పనిముట్లు అందజేస్తామని అన్నారు. అర్హులైన రైతులు ఈ నెల 15వ తేదీలోపు మద్దిరాల క్లస్టర్‌లోని రైతు వేదికలో ఏఈఓలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.


మత్తుకు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దు



ప్రచారం నిర్వహిస్తున్న రాచకొండ ప్రభాకర్

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మినీట్యాంక్‌బండ్‌పై జరుగుతున్న వినాయక నిమజ్జన వేడుకల్లో పలువురికి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతరలు, సంతలు, రద్దీగా ఉండే ప్రాంతాలలో సెలవ రోజులలో, ఖాళీ సమయాలలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

యూరియా అందించడంలో ప్రభుత్వాలు విఫలం



నాగారం : మాట్లాడుతున్న పోలెబోయిన కిరణ్

నాగారం: రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు పోలెబోయిన కిరణ్ అన్నారు. శుక్రవారం డి.కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. యూరియా కోసం రైతులు రోజుల తరబడి దుకాణాల వద్ద పడిగాపులు కాస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో న్యూడెమోక్రసీ నాయకులు గాడిదల శీను, పడిశాల సంజీవ, కడారి సైదులు, ఏర్పుల మల్లేష్, ధర్మల్ల జానీ, లక్ష్మణ్, నాగరాజు, లింగయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని, పంటలను కాపాడాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి అన్నారు. శుక్రవారం అనాజీపురంలో జరిగిన సీపీఎం గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో లక్కపాక ముత్తయ్య, లక్ష్మయ్య, నాగయ్య, శ్రీదేవి, ప్రమీల, వెంకన్న, వెంకటమ్మ, వేణు, నరసయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి : యూరియా కొరత తీర్చాలని శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక పీఏసీఎస్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మచ్చ నర్సయ్య, శిగ వెంకన్న, సైదయ్య, సంపతి వెంకన్న, కొమ్ము విజయ్, పగిడిమర్రి శేఖర్, రవి పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు హర్షణీయం

తుంగతుర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జీఎస్టీ తగ్గింపు నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పేదలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.

విద్యార్థుల జీవితానికి వెలుగు.. గురువులు



సూర్యాపేట అర్బన్ : పట్టణంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న వాసవీ వనితా క్లబ్ సభ్యులు



తుంగతుర్తిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సూర్యాపేట అర్బన్ : విద్యార్థుల్లో అజ్ఞానమనే అంధకారాన్ని దూరం చేస్తూ విజ్ఞానమనే వెలుగును నింపేవారు గురువులు అని వాసవీ వనితా క్లబ్ జిల్లా అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి అన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలో ఉత్తమ ఉపాధ్యాయులు వంగపల్లి పుష్పలత, రాచకొండ శ్రీదేవి, మానుపురి రమేష్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఆర్‌సీ మిర్యాల సుధాకర్, డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జ్ కలకోట లక్ష్మయ్య, సింగిరికొండ రవీందర్, బండారు సత్యనారాయణ, తోట శ్యామ్‌ప్రసాద్, మిట్టపల్లి రమేష్, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, చల్లా లక్ష్మయ్య, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బందు క్రిష్ణయ్యను ఆయన పూర్వ విద్యార్థి ఎలిపెద్ది మల్లారెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

అర్వపల్లి : కాసర్లపహాడ్ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయుడు దండుగుల యల్లయ్య రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడంతో శుక్రవారం పీఆర్‌టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి, జిల్లా మాజీ గౌరవాధ్యక్షుడు కందుకూరి శివశంకర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉల్లెందుల సైదులు, జలగం పురుషోత్తం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రారెడ్డి, శంకర్, దయాకర్, రాజశేఖర్, సైదులు, నాగరాజు, శేఖర్, మహేష్, వీరేష్, దుర్గయ్య, రాజశేఖర్, బషీర్, తదితరులు ఉన్నారు.



గోరెంట్లలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడిని సన్మానిస్తున్న పూర్వ విద్యార్థి ఎలిపెద్ది మల్లారెడ్డి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానం..

తుంగతుర్తి : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల కేంద్రంలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎర్ర హరికృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, కాస మల్లయ్య, తాళ్లపల్లి యాదగిరి, గుజ్జ రామచంద్రయ్య, బండారు రామచంద్రయ్య, అబ్బయ్య, మిట్టగడుపుల పురుషోత్తం, ఉపాధ్యాయులు ఎల్లబోయిన కృష్ణవేణి, విజయలక్ష్మిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు తల్లాడ కేదారి, గుండగాని రాము, ఓరుగంటి సుభాష్, పులుసు వెంకటనారాయణ, గిరి టైలర్స్, వీరబోయిన రాముల యాదవ్, ఎనగందుల శ్రీను, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఈగ నాగన్న, జిల్లా ఉపాధ్యక్షుడు దయాకర్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొత్తగట్టు మల్లయ్య, కందుకూరి సోమయ్య, కడెం లింగయ్య, చేను శ్రీనివాస్, కందుకూరి ప్రవీణ్, కడెం మల్లయ్య పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నాయకులు



తిరుమలగిరి : కస్తూరిబా పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు